త్రివర్ణ శోభితం

- వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు
- ఘనంగా తెలంగాణ విమోచన, సమైక్యత దినోత్సవం

భారత సైనికులు ఆపరేషన్ పోలోతో నిజాం పాలనను అంతమొందించడంతో ఇక్కడి ప్రజలకు స్వేచ్ఛా వాయువులు పీల్చారు. దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం తెలంగాణ విమోచన దినోత్సవ, జాతీయ సమైక్యతా దినోత్సవ పేరిట వేడుకలు నిర్వహించుకుంటున్న విషయం తెలిసిందే. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో ఆదివారం ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. నిజాం చెర నుంచి విడిపించిన సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి తెలంగాణ మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగేదన్నారు. నాటి కేంద్ర హోంశాఖ మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందన్నారు. – కూకట్‌పల్లి


జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో విమోచన దినోత్సవంలో కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు


పాపిరెడ్డినగర్‌లో నైజాం విముక్తి స్వాతంత్ర్య అమృతోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో..


పంచశీల స్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


భూదేవిహిల్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్‌యాదవ్


వివేకానందనగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు కొరదాల నరేష్


అంజయ్యనగర్‌లో బీజేపీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో కాన్నె ప్రకాశ్



ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంలో నాయకులు, విద్యార్థులు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జోనల్ కమిషనర్ వి. మమత, అధికారులు


పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న వద్దేపల్లి రాజేశ్వరరావు

క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



కూకట్‌పల్లి: తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

షెడ్ ప్రారంభం



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి సంగీనగర్ కోమనిగడ్డలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో షెడ్ నిర్మాణ దాత, టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు ఆదివారం షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వెంగళరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, కొమ్ము బాబు, డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, గురుమూర్తి, బషీర్, ఆలయ కమిటి మెంబర్స్ శివశంకర్‌రావు, సురేష్, రవి, కొత్తూరు బాబు, మహేష్, కృష్ణ, క్రిష్టయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

అల్పాహార విందు


అల్పాహార విందులో పాల్గొన్న బుచ్చిబాబు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

కూకట్‌పల్లి: భరత్‌నగర్ కాలనీలో గుడ్‌మార్నింగ్ వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు ఉదయం అల్పాహార విందు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాకర్ సభ్యుడు బుచ్చిబాబుకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సుమారు వంద మంది పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి


నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కూకట్‌పల్లి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును చట్టబద్ధ కల్పించాలని కూకట్‌పల్లి అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న నిరసన దీక్షలు ఆదివారానికి 7వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండి వర్గీకరణ బిల్లును చేస్తామని చెబుతూనే బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఇదే ఆఖరి అవకాశమన్నారు. వచ్చే ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో బిల్లు పెట్టకపోతే బీజేపీయే ప్రధాన శత్రువుగా మాదిగ సమాజం భావించాల్సి వస్తుందన్నారు.

వివేకానందనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం


మాట్లాడుతున్న కార్పొరేటర్ రోజాదేవి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ పీజేఆర్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని మట్లాడారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ఇళ్లకు వచ్చి ఎంక్వయిరీ చేయకపోతే తన దృష్టికి తీసుకువస్తే ఎంక్వయిరీ చేయిస్తామననఆరు. ఎవరైనా కొత్తగా వచ్చిన వారు అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండితే వారిని కొత్త ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి


విశ్వకర్మ ఆలయంలో జరిగిన పూజలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విరాట్ విశ్వకర్మ భగవానుడిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు కార్పొరేటర్‌కు అందజేసి అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రి యాదగిరి, వీరేష్ ముదిరాజు, దేవి, లలిత, చారి తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన అందేలా సహకరిస్తాం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి అధ్యక్షతన, ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ యోజన గురించి చర్చించారు. ఈ పథకంలో 18 కుల వృత్తులకు రూ.1 నుంచి రూ.3లక్షల వరకు, పనిముట్ల కోసం రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తారన్నారు. విశ్వకర్మలకు ఈ పథకం అందేలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా సోమవారం జరగబోయే బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.


విశ్వకర్మ యోజన పథకం గురించి చర్చించిన పన్నాల హరీష్ రెడ్డి, తదితరులు

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కూకట్‌పల్లి: వినాయక చవితిని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాలను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ కాలనీలో మట్టి వినాయకులను పంపిణీ చేసిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు


బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు


వివేకానందనగర్ కమిటీహాల్‌లో పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం



వినాయక చవితి సందర్భంగా భరత్‌నగర్ మార్కెట్ వద్ద పత్రి, వినాయక ప్రతిమల విక్రయాలు, కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

హాయిగా నిదురపో తల్లిగా..



వినాయక చవితికి తోరణాలు అమ్ముకోవడానికి దంపతులు భరత్‌నగర్ కాలనీకి వచ్చారు. చిన్నారిని ఆడించే వారు ఇంట్లో లేకపోవంతో తమతో పాటే చిన్నారిని తీసుకొచ్చారు. చిన్నారి నిద్రలోకి జారుకోవటంతో అక్కడే రోడ్డు పక్కన పడుకోబెట్టి తోరణాలను విక్రయించారు. – మూసాపేట

మార్కెట్లకు పండగ శోభ

మూసాపేట: వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం జోన్ పరిధిలోని మార్కెట్లు కిటకిటలాడాయి. పూలు, పండ్లు, పత్రి, పూజాసామగ్రి విక్రయాలతో ఒకరోజు ముందే పండగ శోభ సంతరించుకుంది. భరత్‌నగర్ కాలనీ కూరగాయల మార్కెట్, కేపీహెచ్‌బీ రైతుబజార్ వద్ద పత్రి ఆకులు, పూలు, పండ్లను ఇతర జిల్లాల నుంచి వచ్చి విక్రయిస్తున్నారు. అదే విధంగా జోన్ పరిధిలో వినాయక మండపాలను అందగా అలంకరిస్తూ.. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. మండప నిర్వాహకులు మొదటి రోజు పూజకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



పండగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకుందాం

పీస్ కమిటీ సమావేశంలో ఏసీపీ శివభాస్కర్


పాల్గొన్న పీస్ కమిటీ ప్రతినిధులు, అధికారులు


మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఏసీపీ శివభాస్కర్

మూసాపేట: కూకట్‌పల్లి ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్‌లో కూకట్‌పల్లి పోలీస్‌ల ఆధ్వర్యంలో వినాయక చవితిపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్‌పల్లి ఏసీపీ శివభాస్కర్ మాట్లాడుతూ... వినాయక పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకుందామన్నారు. మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం చేసే సమయంలో, నవరాత్రుల వేళల్లో పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేయవద్దన్నారు.

◆ మండపాల వద్ద, నిమజ్జనం సమయంలో విద్యుత్‌కు చిన్నారులను దూరంగా ఉండేలా చూడాలన్నారు. నిమజ్జన ర్యాలీలో చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని, మహిళలు చైన్ స్నాచర్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి, పగలు ఖచ్చితంగా నిర్వాహకులు ఉండాలని, దీపం వంటివి ఏర్పాటు చేసినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిమజ్జనం చేసే తేదీలు చెబితే నిమజ్జన రూట్ మ్యాప్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సురేందర్, అల్లాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఆంజనేయులు, కేపీహెచ్‌బీ డీఐ రాజేందర్, కూకట్‌పల్లి డీఐ వెంకటేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

కూకట్‌పల్లి: తుక్కుగూడలో నిర్వహించనున్న విజయభేరి సభకు టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ అన్ని డివిజన్‌ల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, బయలుదేరి వెళ్లారు.

సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో...

కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో ఆదివారం తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, పలు డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణరాజ్‌పుత్, నరసింహ యాదవ్, రమాదేవి, మారుతీ, రేణుక, జోజోమ్మ, భారతమ్మ, రాధా, విజయ లక్ష్మీ తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.


గొట్టిముక్కల వెంగళరావు ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు


డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు


ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: ప్రధాని మోదీ జన్మదినాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్‌రావు, అర్శనపల్లి సూర్యారావు, ముమ్మారెడ్డి ప్రేమకుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.